ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
సంక్షిప్తి

2017 సం॥ ఆంధ్రప్రదేశ్ 4వ చట్టం–ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏర్పాటు) – నియమములు,2018 – నోటిఫికేషన్ – ఉత్తర్వులు జారీ.

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (పియంయు) శాఖ

జి.ఓ.ఎమ్.ఎస్.సంఖ్య. 40 **తేది. 10-07-2018**

క్రింది వాటిని పరిశీలించండి

1. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం, 1966 (ఆం.ప్ర. అధికార భాషా చట్టం నెం. 9, 1966)
2. ఆంధ్రప్రదేశ్ పర్యాటకం, సంస్కృతి మరియు వారసత్వ మండలి చట్టం, 2017 (2017 ఆం.ప్ర. చట్టం నెం. 4) ఆంధ్రప్రదేశ్ గెజిట్ (పార్ట్ **IV** – బి, అసాధారణ సంచిక)) నెం. 4, తేది. 26-04-2017

ఉత్తర్వు:

సూచిక 1 నందు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం 1966 (ఆంధ్రప్రదేశ్ చట్టం నెం. 9) తెలుగు, ఉర్దూ భాషలను రాష్ట్ర అధికార భాషలుగా అధికారిక విధుల ఉపయోగార్ధం మరియు రాష్ట్ర శాసన పరిషత్తు కార్యక్రమాల నిర్వహణార్థం ఉపయోగించుటకు మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క కొన్ని అధికారిక విధుల ఉపయోగార్ధం ఆంగ్ల భాష కొనసాగింపుపై, అదేవిధంగా శాసన పరిషత్తు కార్యక్రమాల నిర్వహణలో ఆంగ్ల భాషను వినియోగించుటపై ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చు వరకు అధికార భాషగా తెలుగు ఉపయోగం పైన రాష్ట్రంలోని కొన్ని ప్రకటిత ప్రాంతాలలో అధికారిక వ్యవహారాలో ఉర్దూ భాష వినియోగంపై అధికార భాషాసంఘం సమీక్షించుటకు నిబంధనలు పొందుపరచడమైనది.

2. 2 వ సూచికలోని ఆంధ్రప్రదేశ్ పర్యాటకం, సంస్కృతి మరియు వారసత్వ మండలి చట్టం, 2017 (2017 ఆంధ్రప్రదేశ్ చట్టం – 4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ప్రాచుర్యం, కళా సంస్కృతుల అభివృద్ధి, తెలుగు ప్రజల వారసత్వ పరిరక్షణ ప్రాచుర్యానికి అవసరమైన స్వయం ప్రతిపత్తిగల ప్రాధికార సంస్థలను ఏర్పాటు చేయుటకు అధికారమును కలిగియున్నది.

3. తదనుగుణంగా ఈ క్రింద పేర్కొన్న ప్రకటన తేది. 18-07-2018, ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజిట్ సంచిక నందు ప్రకటించడమైనది.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వ మండలి చట్టం, 2017 నందున సెక్షన్ -6, 10 (1) (బి) మరియు 42 ద్వారా ఒసగబడిన అధికారాలననుసరించి ఈ క్రింది నియమములను జారీ చేయడమైనది.

భాగము – I

1. సంగ్రహనామము విస్తరణ మరియు ప్రారంభం.
   1. ఈ నియమాలను ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏర్పాటు) నియమాలు – 2018 అని పిలువవచ్చు.
   2. ఈ నియమాలు ఆంధ్రప్రదేశ్ అంతటికిని వర్తించవలెను.
   3. ఈ నియమాలు 18-7-2018 తేదీన అనగా గెజిటు ప్రచురణ తేదీ నుండి అమలులోకి రావలెను.

2. నిర్వచనాలు :

ఈ నియమాలలో ఈ క్రింది పదాలు ఇతర విధముగా కోరబడిననే తప్ప

I. ప్రాధికార సంస్థ (అథారిటీ) అంటే (సెక్షన్-6 క్రింద ఏర్పాటు చేయబడిన) ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ

II. 'ఛైర్మన్' అనగా తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఛైర్మన్ (అధ్యక్షులు)

III. అప్పటి శాఖ అనగా అధికార భాషా సంఘం

IV. నిధి అనగా నియమం 8 ప్రకారం ఏర్పాటయ్యే తెలుగు భాషాభివృద్ధి నిధి

V. ప్రాజెక్టులు మరియు ప్రొగ్రాములు (ప్రణాళికలు మరియు కార్యక్రమములు) అనగా రాష్ట్రంలో తెలుగు భాషాభివృద్ధి మరియు ప్రాచుర్యం కొరకు తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ యొక్క ఆమోదం పొందినవి

2. ఈ నియమాలలో నిర్వచించని పదాలు మరియు వ్యక్తీకరణలు, చట్టంలో వాడే అర్థాలను కలిగి ఉండవలెను.

భాగము - 2

తెలుగు భాష అభివృద్ధి ప్రాధికార సంస్థ (అథారిటీ) - ఏర్పాటు

3. ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు.

1. చట్టంలోని సెక్షన్-6 ప్రకారం ఒసగబడిన అధికారాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. తదుపరి ఈ సంస్థ ప్రాధికార సంస్థ (ఆథారిటి) గా పేర్కొనబడుతుంది. ఈ సంస్థ ఒక పాలక మండలిని కలిగి ఉండి నిరంతరం కొనసాగుతూ తనదైన ప్రత్యేక ముద్ర (సీలు) ను కలిగి వుంటుంది. స్థిరచర ఆస్తుల, క్రయవిక్రయాదులు చేయటానికి అధికారం కలిగి వుండి, ఇతరులతో ఒప్పందాలు కుదుర్చుకొనడానికి మరియు దావాలు వేయుటకు మరియు దానిపై దావాలు వేయబడి కోర్టు ద్వారా పరిష్కరించుకొనడానికి అధికారం కలిగి ఉంటుంది.

2. ప్రాధికార సంస్థ (అథారిటీ) నందు ఈ క్రింద సూచించిన వారు ఉంటారు.

అ) ఛైర్మన్ (అధ్యక్షులు)

ఆ) ప్రభుత్వ సాధారణ పరిపాలన, న్యాయ , కార్మిక, పర్యాటక & సాంస్కృతిక మరియు విద్యాశాఖలు నిర్వహించే కార్యదర్శులు / ముఖ్య కార్యదర్శులు / ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు

ఇ) తెలుగు సాహిత్యం, పరిపాలన మరియు న్యాయ వ్యవహారాలలో విశిష్ట అనుభవం కలిగిన నలుగురు నిపుణులు

ఈ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమీషను యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి.

ఉ) ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

3) ప్రభుత్వం నియమించిన తెలుగు భాష, సాహిత్యం, పరిపాలన రంగాలలో విశిష్ట అనుభవం కలిగిన ముగ్గురు సభ్యులతో కూడిన సెర్చ్ కమిటి ఎంపిక చేసిన వారిని అధ్యక్షులు మరియు సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమిస్తుంది.

4) ప్రాధికార సంస్థ కూర్పు (కాంపోజిషన్) మరియు ఖాళీలు వలన కాని గైరుహాజరు వలన అవసరమైన సంస్థ పున:నిర్మాణం మరియు దాని సమావేశ నిర్వహణ చట్టంలోని మొదటి షెడ్యూలు ప్రకారం జరుగుతుంది.

5) ప్రాధికార సంస్థ యొక్క సాధారణ పర్యవేక్షణ మరియు నియంత్రణకు లోబడి దైనందిన వ్యవహారాల నిర్వహణ అధికారం ముఖ్యకార్యనిర్వహణాధికారి కలిగి ఉండవలెను.

6) ప్రాధికార సంస్థ (అథారిటీ) తన లక్ష్యాలు సాధించుటకు అవసరమైన నియమ నిబంధనలు బోర్డు / ప్రభుత్వ ఆమోదమునకు ఆదేశాలకు లోబడి రూపొందించడం జరుగుతుంది.

7) అధ్యక్ష పదవికి ఖాళీ వచ్చినప్పుడు ప్రభుత్వ కార్యదర్శి / ముఖ్య కార్యదర్శులు / ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ వారు ప్రాధికార సంస్థ (అథారిటీ) అధ్యక్షునిగా వ్యవహరిస్తారు.

8) ప్రాధికార సంస్థ (అథారిటీ) తన అధికారాలను, బాధ్యతలను ముఖ్య కార్యనిర్వహణాధికారికి బదలాయించవచ్చును. ప్రాధికార సంస్థ ఆదేశాలకు – లోబడి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏ అధికారాన్నైనా, విధులనైననూ నిర్వహించవచ్చును.

4. వివిధ రంగాల కమిటీల నియామకం :

ప్రాధికార సంస్థ చట్టంలోని సెక్షన్ – 7 అనుసరించి ఈ క్రింద సూచించిన కమిటీలను అర్హులుగా భావించిన సభ్యులతో నియమించవచ్చును.

అ) అధికార భాషగా తెలుగు అమలుపై కమిటీ

ఆ) విద్యారంగంపై ప్రత్యేక దృష్టితో తెలుగు భాషాభివృద్ధి కమిటీ

ఇ) ఇ–తెలుగు అభివృద్ధి కమిటీ

ఈ) అనువాదాలు, ప్రచురణల కమిటీ

ఉ) అంతర్జాతీయ తెలుగు అభివృద్ధి కమిటీ

భాగము –3

ప్రాధికార సంస్థ కృత్యములు

5. ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు :

1. సెక్షన్–11 క్రింద ప్రాధికార సంస్థ (అథారిటీ) విధులు ఈ క్రింది విధంగా ఉంటాయి.

I. సాధారణ కృత్యములు:

ప్రతి సంవత్సరం తెలుగు భాష అభివృద్ధికి (ప్రాజెక్టులు మరియు ప్రొగ్రామ్‌లు) ప్రణాళికలు, కార్యక్రమాలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపవలెను.

II. అధికార భాషగా తెలుగు అమలు:

అ) అధికార భాషగా తెలుగు అమలుకు ఉన్న ఇబ్బందులను గుర్తించి వాటిని పరిష్కరించటానికి తగిన చర్యలు తీసుకొనుట.

ఆ) ప్రజాసేవకు అనుగుణంగా వారు పలు శాఖలలో ఉపయోగించే వివిధ నమూనాలను తెలుగు భాషలోకి అనువదించి వాటిని నిపుణతతో రూపకల్పన చేయుట.

ఇ) ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో ఉపయోగించే రిజిష్టర్లను, కరపత్రాలను, ప్రచురణలను, ఇతర ప్రచార సామాగ్రిని సులభంగా అర్థమయ్యే తెలుగులో ముద్రించేందుకు ముద్రణ చర్యలు చేపట్టుట.

ఈ) రాష్ట్రంలోని హైకోర్టు మరియు ఇతర న్యాయస్థానాల్లో తెలుగులో తీర్పులిచ్చేందుకు ఆయా న్యాయస్థానాలతో సమన్వయపరచుట.

ఉ) ప్రభుత్వ సిబ్బంది తమ విధి నిర్వహణలో తెలుగు భాషను ఉపయోగించే విధంగా వారికి తగిన శిక్షణా కార్యక్రమాలు, ప్రదర్శనలు, చర్చా వేదికలు, సెమినారులు నిర్వహించుట

ఊ) తెలుగు బోధనాంశాలను (సిలబస్), పరీక్షా విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించటమే కాకుండా ప్రజా సేవకులు కాలానుగుణంగా పాఠ్య ప్రణాళికలు, పరీక్షల విధానాల్లో చేసే మార్పులు తెలుగు భాషలోనే ఉండాలి.

ఎ) కేంద్ర ప్రభుత్వ సంస్థలైన విమానాశ్రయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు మరియు ఇతర సేవా కేంద్రాలు, ప్రజలతో సంబంధాలున్న ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసే ప్రదర్శన బోర్డులు, నోటీసులు, నామ ఫలకాలు మొదలైన కేంద్ర ప్రభుత్వ భాషావిధానానికి అనుగుణంగా ప్రాంతీయ భాషలో కూడా ఉండేటట్లు చర్యలు చేపట్టుట.

ఏ) పరిపాలనకు సంబంధించిన విషయాలపై రిఫరెన్స్ గ్రంథాలను తయారుచేయించుట, ముద్రించుట, పంపిణీ చేయుట మొదలగు విషయాలపై నిర్ణయాలు తీసుకొని ప్రగతిని సమీక్షించి ఇందుకు అవసరమైన సూచనలు చేయుట

ఐ) ప్రభుత్వ పాలనలో ఆఫీసు నోటు తయారీ దగ్గర్నుండి రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే బిల్లు వరకు, తెలుగు భాషలో జరిగే విధంగా ప్రోత్సహించుట.

ఒ) గ్రామ సచివాలయం మొదలు ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే జరిగే విధంగా ప్రోత్సహించాలి.

ఓ) తెలుగు అధికార భాషగా అమలు జరుగుతున్న తీరును డివిజనల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రమం తప్పక అన్ని స్థాయిల్లోను సమీక్షలు జరిగేటట్లు చర్యలు తీసుకొనుట.

ఔ) శాస్త్ర, సాంకేతిక, న్యాయ పరిపాలనా రంగాలలో ఇతర భాషలలో వస్తున్న పారిభాషిక పదాలను తెలుగులో ప్రత్యామ్నాయ పదాలను తయారు చేసుకోవటానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి దానిని అమలు చేసి 'పద నిధి' (పద బ్యాంకు) ని ఏర్పాటు చేయుట.

అం) వివిధ ప్రభుత్వ శాఖల ఉపయోగార్థం పరిపాలనా పదకోశాలను తయారుచేసి ముద్రించుట.

అ:) నామ ఫలకాలు, బోర్డులు, ఫ్లెక్సీలు, బ్యానర్లు మరియు ఇతర ప్రచార సామాగ్రి తెలుగు భాషలో ఉండేటట్లు ఉత్తర్వులు ఇచ్చి వాటిని ఉల్లంఘించే వారిని దండించేందుకు అవసరమగు చర్యలు చేపట్టుట.

క) ప్రభుత్వ కార్యాలయాల నామ ఫలకాలు, పునాది మరియు ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తెలుగు భాషలోనే స్పష్టంగా వ్రాసి పెట్టేటట్లు చర్యలు తీసుకోవాలి. ఉల్లంఘన దారులను దండించేందుకు చర్యలు చేపట్టుట.

III. తెలుగు భాషాభివృద్ధి :

విద్య :

అ) విద్య మరియు సాంస్కృతిక రంగాల్లో తెలుగు భాషకు ప్రాచుర్యం, ప్రాధాన్యత ఉండేటట్లు చర్యలు చేపట్టుట.

ఆ) తెలుగు పాఠ్యపుస్తకాల ప్రమాణాలు పరిశీలించి వాటిలో ఉన్న లోపాలను సరిదిద్దుటకు అవసరమైన ఆదేశాలు జారీచేయుట.

ఇ) ఇంటర్మీడియట్ (మాధ్యమిక) లేదా సమానమైన స్థాయి వరకు విద్యార్థుల అధ్యయన ప్రమాణాలను పరీక్షించుట.

ఈ) విద్యార్జన దశలో మొదటి 12 ఏళ్ల వరకు తెలుగు పాఠ్యాంశంగా ఎంచుకొనేటట్లు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించుట.

ఉ) ప్రపంచ వ్యాప్తంగా మానవ జీవనశైలిని, ఆలోచనా విధానాన్ని మలుపు తిప్పిన తత్వ, విజ్ఞాన, వైద్య, గణిత, ఆర్థిక, చారిత్రక శాస్త్రాలలో, ఇంజనీరింగ్, కళా రంగాలలో వచ్చిన ఉత్తమ రచనలను (ప్రచురణ లేదా డిజిటలైజేషన్) అనువదింప చేయుట.

ఊ) తెలుగు భాషేతరులు, తెలుగు నేర్చుకొనటానికి వీలుగా అవసరమైన పాఠ్యాంశాలను (సిలబస్), సాహిత్యాన్ని డిజిటల్ కంటెంట్‌ని మార్చి బోధనా తరగతులను నిర్వహించుట.

ఎ) తెలుగు విద్యార్థులకు నిర్దేశించిన పాఠాలు, భాష పరంగాను, విషయ పరంగాను సరైన ప్రామాణాలతో ఉన్నవా? లేవా? అని నిర్ధారించుట.

ఏ) తత్వ, వైద్య, విజ్ఞాన, న్యాయ, ఇంజనీరింగ్ శాస్త్రాలకు సంబంధించిన బృహత్ నిఘంటువులు నవీకరించి అవసరమైన వాటిని ముద్రించుట.

ఐ) వివిధ కాలాలలో ఆయా కవులు వారి సాహిత్యంలో ఉపయోగించిన అచ్చ తెలుగు పదాలను గుర్తించి వాటిని తిరిగి జన సామాన్యంలోకి పంపి ఆ పదాలకు వ్యాప్తి కలిగించుట.

ఒ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సమన్వయంతో తెలుగు భాష యొక్క ప్రాచీన విశిష్టత, అక్షర రమ్యత, శబ్ద సౌందర్యం వ్యాప్తిలోకి తీసుకొని వచ్చుట.

ఓ) యువత తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకొని ఆ భాషను వినియోగించే విధంగా వారిని ప్రోత్సహించడానికి అవసరమైన చర్చాగోష్ఠులు, కార్యశాలలు, వివిధ రకాల పోటీలు నిర్వహించుట.

ఔ) తెలుగు భాష, సంస్కృతి మరియు వారసత్వ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించుట.

అం) భారత ప్రభుత్వ సంస్థల సమన్వయంతో పనిచేయుట.

అ:) ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రపంచ మహాసభలను నిర్వహించి ఆ సభలను తెలుగు భాష, సంస్కృతి, వారసత్వాల అన్ని అంశాల చర్చా వేదికగా రూపొందించుట.

IV ఇ-తెలుగు అభివృద్ధి

అ) తత్వశాస్త్రం, విజ్ఞాన శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, గణితం, వైద్యం, చరిత్ర, కళలు, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ మరియు ఇతర రంగాలకు సంబంధించిన శాస్త్ర జ్ఞానాన్ని డిజిటల్ రూపంలో తయారుచేయుట.

ఆ) తెలుగు భాషను అంతర్జాలంలోను, ఇతర ప్రసిద్ధ వెబ్‌సైట్‌లలోను మరియు ఐ.టి.అప్లికేషన్స్‌లోను తెలుగును విరివిగా వాడకానికి ప్రోత్సహించుట.

ఇ) తెలుగు భాష అధ్యయనం కోసం ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించుట.

ఈ) ప్రాధికార సంస్థ వెబ్‌సైట్‌లో అన్ని కావ్యాలను నిక్షిప్తం చేయుట.

ఉ) ప్రాధికార సంస్థ వెబ్‌సైట్‌లో అన్ని శాసనాలు మరియు తాళపత్ర గ్రంథాలను డిజిటలైజేషన్ చేసి పొందుపరచటం.

ఊ) ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాల్లో యూనికోడ్ వాడాకాన్ని ప్రోత్సహించి మొత్తం సమాచారాన్ని యూనికోడ్‌లోనే పొందుపరచటం.

ఎ) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి.) సంస్థల సమన్వయంతో తెలుగు భాషలో అన్ని ప్రముఖమైన (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టూల్స్) సమాచార సాంకేతిక సాధనాలు (సాఫ్ట్‌వేర్) తెలుగులో లభించేటట్లు కృషిచేయుట.

V. (A) అనువాదాలు మరియు ప్రచురణలు :

అ) వివిధ శాఖల సమన్వయంతో, ఆయా శాఖలకు సబంధించిన పారిభాషిక మరియు పరిపాలనా పదకోశాలను ఇతర సమాచారాన్ని తెలుగులోకి అనువదింప చేసి, తెలుగును అధికార భాషగా మరింత పటిష్టంగా అమలు చేయుటకు కృషిచేయుట.

ఆ) తెలుగు నిఘంటువులను, బృహత్ నిఘంటువులను ముద్రించి, భద్రపరచి తెలుగు భాష సంస్కృతి వారసత్వాలపై ఇతర భాషలలో లభ్యమవుతున్న పరిశోధనా గ్రంథాలతో పాటు అనువదింప చేయుటకు కృషి చేయుట.

ఇ) అనువాదాలు సాధారణ పదాలతో సామాన్యుడికి కూడా అర్థమయ్యే రీతిలో ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనుట

ఈ) అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరిగే విధంగా అనువాదానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాలు రూపొందించుట.

ఉ) మాతృ భాషను పాలనా భాషగా, బోధనా భాషగా ఉపయోగించడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసే కథలు, పద్యాలు, నాటకాలు ప్రోత్సహించి వాటి ముద్రణ చేపట్టుట.

(B) పురోభివృద్ధి ప్రచార వ్యూహం :

అ) గోడ పత్రికలు, కరపత్రాలు, హోర్డింగ్స్, వినియోగ సూచీలు (యూజర్ మ్యానువల్), డిజిటల్ కంటెంట్ తయారుచేసి ముద్రించుట.

ఆ) మాతృభాష వినియోగంపై ఉద్యోగులు మరియు ప్రజలలో అవగాహన కలిగించటానికి ప్రయత్నం చేయుట.

ఇ) రాష్ట్రంలో తయారవుతున్న కంప్యూటర్ హార్డువేర్ పరికరాల వినియోగం కోసం ఉపయోగిస్తున్న యూజర్ మాన్యువల్స్ (వినియోగ సూచీలు) తెలుగులో రూపొందేటట్లు సహకరించుట.

ఈ) రాష్ట్రంలో నడిచే విమానాలు, రైళ్లు, బస్సుల్లో వ్రాత మూలకంగా గాని లేదా మౌఖికంగా జరిగే సంభాషణలన్నీ (అనౌన్స్‌మెంట్) తెలుగు భాషలో జరిగేటట్లు చర్యలు చేపట్టుట.

ఉ) తెలుగు భాషలో క్రొత్త మరియు వినూత్న ఖతులు (ఫాంట్లు) తయారీకి తోడ్పడుట.

(C) అంతర్జాతీయ తెలుగు భాషాభివృద్ధి :

అ) తెలుగు భాషీయులు అల్ప సంఖ్యాకులుగా (మైనార్టీలుగా) ఉన్న ఇతర రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలతో చర్చలు జరిపి అక్కడ తెలుగు బోధనకు చర్యలు చేపట్టుట.

ఆ) హిందీ రాష్ట్రాలలో తెలుగును మూడవ భాషగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకొనుట.

ఇ) భారతదేశ ప్రభుత్వం యొక్క ఆధికారిక భాషా సంఘంతో చర్చించి కేంద్ర అధికార భాషా సంఘం పరిధిని కేవలం హిందీ భాషకే పరిమితం కాకుండా భారత రాజ్యాంగం 8వ షెడ్యూలులో పేర్కొన్న అన్ని భారతీయ భాషలకు విస్తరింప చేయుటకు ప్రయత్నించుట.

ఈ) సరిహద్దు మండలాల్లో పొరుగు రాష్ట్రాల భాషల ద్వారా తెలుగుపై జరుగుతున్న వ్యతిరేక పరిణామాల నుండి తెలుగు భాషను రక్షించుకునేందుకు అవసరమైన ప్రత్యేక పథకాలను, కార్యక్రమాలను రూపొందించి అమలు చేయుట.

ఉ) ఇతర రాష్ట్రాలలో తెలుగు భాషకు సంబంధించి విద్య, పాలనాపరంగా తలెత్తే సమస్యలను పరిష్కరించడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో కృషిచేయుట.

2. సబ్‌రూల్ -1 ప్రకారం నిర్దేశించిన విధులే కాకుండా ప్రాధికార సంస్థ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్పగించిన విధులను నిర్వర్తిస్తుంది. అటువంటి విధుల నిర్వహణలో ప్రాధికార సంస్థ చట్టం అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తున్నట్లుగానే పరిగణించబడును. అట్టి బాధ్యతల నిర్వహణలో చట్టంలోని నిబంధనలు (ప్రొవిజన్స్) ప్రాధికార సంస్థకు వర్తిస్తాయి.

3. ఈ చట్టాన్ని తగిన విధంగా అర్థం చేసుకొని అమలు జరిపిన అధికారి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని బాధ్యులు కారు. కోర్టు నందు కూడా వారి విధి నిర్వహణను ప్రశ్నించడానికి అధికారం లేదు.

భాగము- 4

ప్రాధికార సంస్థ - అధికారాలు (అధారిటీ పవర్స్)

6. ప్రాధికార సంస్థ అధికారాలు -

1. చట్టం సెక్షన్-13 ప్రకారం ప్రాధికార సంస్థ ఈక్రింద సూచించిన అధికారాలలో ఏ ఒక్కటి గాని, అంతకన్న ఎక్కువ గాని అధికారాలు ఉపయోగించవచ్చును.

అ) వివిధ శాఖలకు తెలుగు భాష వినియోగంపై ఆదేశాలు ఇస్తూ వాటి అమలుపై కాల పరిమితితో కూడిన పద్ధతిలో సాంకేతిక, ఆర్థిక మరియు సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని సమీక్షించవచ్చు.

ఆ) తెలుగు భాష అమలుకు సంబంధించిన సమాచారం ఏ ప్రభుత్వాధికారి నుండి, శాసన పరిషత్తు నుండి లేదా

హైకోర్టు నుండి పొందవచ్చును. ఆయా అధికారులు ప్రాధికార సంస్థ కోరిన సమాచారం అందజేయడం తప్పని సరి విధి.

ఇ) ప్రాధికార సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి తన ప్రణాళికలు (ప్రాజెక్టులు), కార్యక్రమాలు (ప్రొగ్రామ్స్) పై సలహాలు ఇవ్వవచ్చు.

ఈ) ప్రాధికార సంస్థ ఆదేశాలను అతిక్రమించిన లేదా విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ప్రభుత్వ ఉద్యోగులపై దండన విధించుటకు నియామక అధికారికి (అపాయింటింగ్ అధారిటి) తగు సూచనలు ఇవ్వవచ్చును.

ఉ) రూల్స్ లో పేర్కొనబడిన జరిమానాలు విధించి వాటిని వసూలు చేయవచ్చును.

ఊ) ప్రభుత్వ ఉద్యోగుల కొరకు నిర్వహించే తెలుగు పరీక్షల పాఠ్యప్రణాళిక (సిలబస్) నిర్ణయించి మరియు ఎప్పటికప్పుడు సమీక్షించవలెను.

ఎ) ప్రజలు తరచుగా సందర్శించే కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలలో తెలుగు భాష వాడకంపై తగు ఆదేశాలు జారీ చేయ వచ్చును.

ఏ) తెలుగు మీడియం సంస్థల స్థితిగతులు సమీక్షించి మరియు వాటి కొనసాగింపుకు అవసరమైన చర్యలు చేపట్ట వలెను.

ఐ) రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో అవసరమైన కార్యాలయాలను ఏర్పాటు చేయవలెను.

ఒ) ఇంటర్మీడియట్ (మాధ్యమిక విద్య) లేక తత్సమానమైన తరగతుల వరకు తెలుగును మొదటి భాషగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయవలెను.

ఓ) ఇంటర్మీడియట్ లేదా తత్సమానమైన తరగతి విద్యార్థుల అధ్యయన స్థాయిని పరీక్షించ వలెను.

ఔ) డిగ్రీ స్థాయి వరకు అన్ని సెమిస్టర్‌లలో తెలుగు భాషను ఒక పాఠ్యాంశంగా బోధించేటట్లు చర్య తీసుకొనవలెను

అం) వైద్యం, ఇంజనీరింగ్ మరియు లా వంటి అన్ని సాంకేతిక కోర్సులలో తెలుగు భాషను ఒక పాఠ్యాంశంగా బోధించేటట్లు చర్యలు తీసుకొనవలెను.

అ:) అన్ని ఆంగ్ల మాధ్యమ విద్యా సంస్థలలో తెలుగు భాషను ఒక పాఠ్యాంశంగా బోధించేటట్లు చర్యలు తీసుకొనవలెను.

క) అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య తెలుగు మాధ్యమంలో జరిగేటట్లు చర్యలు తీసుకొనవలెను.

ఖ) భారత ప్రభుత్వ ప్రాచీన తెలుగు భాషా కేంద్రం (సెంటర్ ఫర్ తెలుగు క్లాసికల్ ల్యాంగ్వేజ్) నిర్వహించే ప్రాజెక్టు వర్కులను సమన్వయం చేసుకొనవలెను.

భాగము – 5

సిబ్బందికి సంబంధించిన నిబంధనలు

7. సిబ్బంది నియామకం :

సర్వీసు కాంట్రాక్టుల ద్వారా లభ్యమయ్యే హౌస్ కీపింగ్, సెక్యూరిటీ, హాస్పటాలిటి మరియు ఇతర సేవలకు సంబంధించిన ఏ సిబ్బందిని పొరుగు సేవల సంస్థ (ఔట్ సోర్సింగ్ ఏజన్సీ) ల ద్వారా నియమించరాదు.

భాగము – 6

ఆర్థిక నిబంధనలు

8. స్థాపన మరియు పరిపాలన తెలుగు భాషాభివృద్ధి నిధి :

1) ప్రభుత్వ ఆదేశాలకు లోబడి తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అజమాయిషి మరియు పాలనా వినియోగం కొరకు 25 కోట్ల రూపాయల మూలధనం (సీడ్ క్యాపిటల్) తో ఏర్పాటు చేసిన నిధి “తెలుగు భాషాభివృద్ధి నిధి” గా వ్యవహరించబడుతుంది.

2) ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు ఇస్తే తప్ప ఈ నిధికి సమకూరే ధనమంతా ఒక షెడ్యూల్డు బ్యాంకు నందు జమ చేయవలెను.

3) పన్ను వసూళ్లలో ప్రభుత్వం నిర్ణయించిన శాతం ఈ నిధికి జమ చేయబడుతుంది.

4) ప్రభుత్వ కార్పోరేషన్‌లు వారి మిగులు ఆదాయంలో 15 శాతం మించకుండా వారి విచక్షణ మేరకు ఈ నిధికి గ్రాంటులుగా ఇవ్వవచ్చును.

5) ప్రైవేటు వ్యక్తుల విరాళాలు మరియు ఇతర వనరులు, మార్గాల ద్వారా అనగా రాత మూలకంగా సంక్రమించే నిధులు, వస్తువులు, ఆస్తులు, సేవలు మరియు స్వచ్ఛందంగా ఇచ్చిన వాటితో నిధులు సమకూర్చుకొనవచ్చును.

6) ఆదాయం పన్ను మరియు కార్పొరేట్ పన్ను విషయంలో ఈ నిధి ప్రభుత్వ నిధిగా పరిగణించబడుతుంది.

7) ముఖ్య కార్యనిర్వహణాధికారి రోజు వారి నిధి నిర్వహణలో బాధ్యత వహించవలసి ఉంటుంది.

9. ఆర్థిక అధికారాలు బదిలీ చేయుట :

బోర్డు మరియు ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే ఆదేశాలకు లోబడి చట్టంలోని సెక్షన్ – 26 ప్రకారం డెలిగేషన్ ఆఫ్ పవర్ ద్వారా ఈ నిధి నుండి ముఖ్య కార్యనిర్వహణాధికారి రూ. 10. 00 లక్షల వరకు పాలనా పరమైన మంజూరు ఇవ్వవచ్చును.

భాగము – 7
ఇతర నిబంధనలు

10. నేరాలు మరియు జరిమానాలు :

1) ఏదైనా సంస్థ యజమాని తన సంస్థ పేరును తెలిపే నామ ఫలకాన్ని తెలుగులో ప్రదర్శించక పోతే ఆ యజమాని రూ. 50,000/– ల వరకు విధించే జరిమానాతో శిక్షార్హుడు. ఆ యజమాని రెండు సార్లు అదే నేరానికి పాల్పడినట్లయితే జరిమానాతో పాటు మూడు నెలలకు మించకుండా జైలు శిక్ష విధించవచ్చును.

2) ప్రభుత్వం నిర్దేశించిన విధంగా శంకుస్థాపన లేదా ప్రారంభోత్సవ సమయాలలో బాధ్యులైన ప్రభుత్వ శాఖాధిపతి లేదా సంస్థాధిపతి తెలుగులో శిలాఫలకాల తయారీలో విఫలమైతే రూ. 10,000/–ల వరకు జరిమానా విధించ వచ్చును.

3) ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఇతర శాఖలతో గాని, ప్రజలతో గాని తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపని శాఖాధిపతి లేదా సంస్థాధిపతికి రూ. 5,000/–ల వరకు జరిమానా విధించవచ్చును.

4) ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అధికార భాషగా తెలుగు అమలును సమీక్షించని శాఖాధిపతికి రూ. 5,000/– ల వరకు జరిమానా విధించవచ్చును.

5) ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో జరిపే కార్యకలాపాలలో తెలుగు భాషను ఉపయోగించని యెడల రూ. 10,000/– ల వరకు జరిమానా విధించవచ్చును.

6) ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తెలుగును పాఠ్యాంశంగా గాని, బోధనా మాధ్యమంగా గాని అమలు చేయని ఏదైనా విద్యా సంస్థాధిపతికి రూ. 50,000/–లు జరిమానా లేదా 6 నెలలకు మించకుండా జైలు శిక్షను విధించవచ్చును.

11. పరివర్తనకాలిక నిబంధనలు : అప్పటి శాఖలో గల ఆస్తులు, బాధ్యతలు, విధులు మరియు ఉద్యోగుల యొక్క బదిలీలకు సంబంధించిన నిబంధనలు చట్టంనందు మూడవ షెడ్యూలు నందు ఏర్పాటు చేసియున్నారు.

ఈ నియమములు ఆర్థిక (ఎఫ్ఎమ్‌యు– జిఏడి. **II**) శాఖ వారి యు.ఓ.నోటు నెం. 37027/80/ఎఫ్ఎమ్‌యు–జిఏడి/ 2017, తేది. 06–04–2018 ద్వారా ఇచ్చిన ఆమోదముతో జారీ చేయబడినవి.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

ముఖేష్ కుమార్ మీనా, ఐఏఎస్.
ప్రభుత్వ కార్యదర్శి

ప్రతి
కమీషనర్, ప్రచురణ మరియు సామాగ్రి కొనుగోలు శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారికి ఈ నోటిఫికేషన్ ను రాష్ట్ర అసాధారణ గెజిట్ సంచిక నందు వెంటనే ప్రచురించుటకు మరియు ప్రభుత్వం వారికి 500 కాపీలు పంపించుటకు
సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ
ఇందలి ప్రతి
గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రధాన కార్యదర్శి వారి ముఖ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వారికి
గౌరవ మంత్రివర్యులు పర్యాటకం, తెలుగు భాష మరియు సంస్కృతి వారి ప్రత్యేక విధి అధికారికి
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారి ప్రత్యేక విధి అధికారి గారికి
ప్రభుత్వ కార్యదర్శి (పర్యాటక) యువజనాభ్యుదయం, పర్యాటకం మరియు సంస్కృతి శాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ప్రత్యేక కార్యదర్శి గారికి
అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వారికి
సంచాలకులు, ఖజానా మరియు లెక్కల విభాగము, ఆంధ్రప్రదేశ్ వారికి
చెల్లింపు మరియు లెక్కల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారికి
ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి, విజయవాడ వారికి
సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ పురావస్తు మరియు మ్యూజియం శాఖ, విజయవాడ వారికి
మేనేజింగ్ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, విజయవాడ వారికి
ఆర్థిక (ఎఫ్ఎమ్‌యు– జిఏడి. **II** ఎ & సి) శాఖ వారికి
ప్రధాన పరిపాలన (సర్వీసులు–సి) శాఖ వారికి
న్యాయ (1) శాఖ వారికి
ఎస్ఎఫ్ / ఎస్‌సి

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారిణి

GOVERNMENT OF ANDHRA PRADESH

A B S T R A C T

A.P. Act No.4 of 2017 – The Telugu Language Development Authority of Andhra Pradesh (Constitution) Rules, 2018" – Notification - Orders – Issued.

= =

YOUTH ADVANCEMENT, TOURISM AND CULTURE (PMU) DEPARTMENT

G.O.Ms.No.40 Date: 10.07.2018

Read the following:-

1) Andhra Pradesh Official Language Act, 1966 (A.P.Act No.9 of 1966).
2) Andhra Pradesh Tourism, Culture and Heritage Board Act, 2017 (A.P. Act No. 4 of 2017) vide A.P. Gazette (Part IV-B, Extraordinary) No. 4, Date: 26.04.2017.

* * *

O R D E R:-

In the reference 1st read above, the Andhra Pradesh Official Language Act, 1966 (A.P. Act No. 9 of 1966) provided for the adoption of Telugu and Urdu Languages as the Languages for the official purposes of the State, and for the transaction of Business in the State Legislature etc., and English Language for continuance in certain official purposes of the State and for use in the Legislature until the State Government otherwise direct; and the Commission on Official Languages, shall review the progress of Telugu as Official Language, and use of Urdu Language in official matters in notified areas in the State.

2) In the reference 2nd read above, the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Act, 2017 (A.P. Act No. 4 of 2017) provided for the development and promotion of Tourism, development of Art and Culture, and conservation and promotion of Heritage of Telugu People in the State of Andhra Pradesh, and to establish an Autonomous Board and Authorities, to achieve the above Objectives and matters committed therewith or incidental thereto.

3) Accordingly, the following Notification shall be published in an Extra-ordinary issue of the Andhra Pradesh Gazette, Dt.18-07-2018.

N O T I F I C A T I O N

In exercise of the powers conferred under sections 6, 10 (1) (b) and 42 of The Andhra Pradesh Tourism, Culture and Heritage Board Act, 2017 (A.P. Act No. 4 of 2017), the Government of Andhra Pradesh hereby, makes the following rules.

PART-I

(1) Short title, extent and commencement**. -**

(1) These Rules may be called the Telugu Language Development Authority of Andhra Pradesh (Constitution) Rules, 2018.
(2) It extend to the whole of the State of Andhra Pradesh.
(3) It shall come into force with effect from 18.07.2018 i.e. Date of Gazette Publication.

…..2

2) Definitions

1. In these Rules, unless the context otherwise requires, —

(i)"Authority" means the Telugu Language Development Authority of Andhra Pradesh established under section 6 of the Act;

(ii) "Chairman" means the Chairman of the Authority;

(iii) "Erstwhile Department" means Department of Official Language;

(iv) "Fund" means the Telugu Language Development Fund established under Rule- 8;

(v) "Projects and Programmes" means the Annual Projects Programmes approved by the Authority, for development and promotion of Telugu Language in the State; and

2. The words and expressions used but not defined in these rules shall have same meanings assigned to them in the Act.

PART-II

TELUGU LANGUAGE DEVELOPMENT AUTHORITY

3) Constitution of the Telugu Language Development Authority of Andhra Pradesh.

(1) In accordance with the powers vested under section 6 of the Act, the State Government hereby constitutes a body to be called the 'Telugu Language Development Authority of Andhra Pradesh', herein after called as the 'Authority' for the State, which shall be a body corporate by the name aforesaid, having perpetual succession and a common seal, with power to acquire, hold and dispose of property, both movable and immovable and to contract and by the said name sue and be sued.

(2) The Authority shall consist of —

a. Chairman;

b. Secretaries to Government dealing with General Administration, Law, Labour, Culture & Tourism and Education Departments.

c. Up to four experts having special knowledge or practical experience in the fields of Telugu literature, administration and law as members.

d. Chief Executive Officer of Andhra Pradesh State Creativity and Culture Commission;

e. Chief Executive Officer and Member-Secretary

(3) The Chairman and Members shall be nominated by the Government on the recommendations of a three (3) members search committee appointed by the Government consisting of Members having special knowledge or practical experience in the field of Telugu language, literature and administration.

…3

(4) The composition and reconstitution of Authority resulting due to vacancies/absence of its members and proceedings shall be as per First Schedule of the Act.

(5) Subject to the general superintendence and control of the Authority the management of the affairs of the Authority shall vest in the Chief Executive Officer.

(6) The Authority shall make required regulations with approval of the Board/Government and standing orders to achieve the object of the Act.

(7) In case of a vacancy of Chairman, the Secretary / Principal Secretary / Special Chief Secretary to Government dealing with Tourism & Culture shall act as the Chairman of the Authority.

(8) Subject to the direction and delegation of the powers by the Authority, Chief Executive Officer may exercise any power or do any act or thing which may be exercised or done by the Authority.

4) Appointment of Sectoral Committees — Under section 7 of the said Act, the Authority is authorised to appoint the following Committees consisting of such members as it thinks fit:-

1. Committee on Telugu Official Language Implementation;
2. Committee on Telugu Language Development with focus on Education;
3. Committee on e-Telugu Development;
4. Committee on Translations and Publications; and
5. Committee on International Telugu Development

PART-III

FUNCTIONS OF THE AUTHORITY

5) Functions of the Authority; —

1) The functions of the Authority under section 11 shall be the following:-

(i) General

(a) To prepare every year projects and programmes for the development of Telugu Language and obtain approval of Government with or without modifications;

(ii) Official Language Implementation

(a) To identify the hurdles in the implementation of Telugu as the official language and to take suitable measures to solve them;

(b) To convert all the forms used by citizens to access public services into Telugu and create professionally designed forms;

(c) To convert all the registers, process flow charts, manuals and publications into easy to understand Telugu in all public offices;

(d) To coordinate with High Court and other courts in the State to deliver their judgements in Telugu;

(e) To organise training programmes, workshops, exhibitions and seminars which facilitate the use of Telugu for public servants;

….4

(f) To prescribe and review from time to time the syllabus and system of Telugu examinations conducted for testing public servants.

(g) To ensure that the Regional Language, as being used in the forms, display boards, notices and name plates in the Central Government establishments such as Airports, Banks, Post Offices and such other offices and undertakings which have a public interface, is in accordance with the language policy of the Central Government;

(h) To take decisions on the matters of preparation, revision, printing and distribution of reference books on administration, to implement the same, to monitor the progress in this field, and to suggest necessary measures;

(i) To encourage that Government business right from preparation of note file to introduction of bills in the State Legislature should be carried out in Telugu;

(j) To encourage that the correspondence in administration right from Village Secretariat is done in Telugu;

(k) To ensure that implementation of Telugu as Official Language is reviewed periodically as a subject at all levels right from divisional level to State level;

(l) To prepare an action plan and implement to create a "word bank" in Telugu to substitute technical, administrative and legal terminology available in other languages;

(m) To develop and publish glossary of administrative terms in Telugu for use by departments;

(n) To ensure name plates, boards, flexies, banners, and other advertisement material are primarily written in Telugu and to initiate necessary panel action against the defaulters; and

(o) To ensure that all boards of Government offices and foundation / inauguration plaques are legibly written in Telugu and to initiate action to punish the defaulters.

(iii) Telugu Language Development

Education

(a) To take action to secure priority for, and promotion of Telugu in the field of education and cultural activities;

(b) To examine the standards of Telugu text books and give instructions to rectify the errors, if any;

(c) To verify the learning levels of students up to intermediate or equivalent;

(d) To motivate students and parents, and convince them to opt for Telugu during the first 12 years of schooling;

(e) To translate works, written or digital, across the world which changed the course of mankind in the fields of philosophy, science, mathematics, engineering, medicine, economics, history, arts and such other fields;

(f) To prescribe syllabus, prepare literature and digital content, and organize Telugu teaching courses for non Telugu persons;

(g) To ensure that Telugu lessons prescribed for students are of proper standards both in content and language;

(h) To improve and/or publish lexicon relating to various professions such as medicine, engineering, science, law, philosophy and so on;

(i) To identify all original Telugu words used by poets of different periods in their literature and introduce them back into popular use;

(j) To coordinate with Andhra Pradesh Creativity and Culture Commission to propagate the classic nature, lyrical beauty and uniqueness of Telugu Language;

(k) To prepare action plans to motivate youth towards adoption of Telugu Language by conducting seminars, workshops and competitions;

(l) To encourage research on Telugu Language, Culture and Heritage;

(m) To coordinate with Government of India institutions; and

(n) To conduct World Telugu Conference every two years and make the Conference a Forum for discussing all aspects of Telugu Language Culture and Heritage;

(iv) e-Telugu Development

(a) To promote creation of digital content in Telugu in the fields of philosophy, science, mathematics, engineering, medicine, economics, architecture, history, arts and such other fields;

(b) To facilitate implementation of Telugu on the internet, and in popular websites and information technology applications;

(c) To provide online courses teaching Telugu language;

(d) To publish all Telugu classics on the Authority website;

(e) To digitalise all inscriptions and palm leaf manuscripts and publish on the Authority website;

(f) To introduce Unicode in all Government correspondences and preserve all information in Unicode; and

(g) To coordinate with Information Technology (IT) companies and facilitate availability of all popular IT tools in Telugu language;

(v) (A) Translation and Publication

(a) To coordinate with all departments to take up translations of glossaries, administrative terminology and other information of departments to facilitate implementation of Telugu as official language;

(b) To publish and preserve the dictionaries, lexicons and to translate them along with other research books on Telugu culture and heritage available in other languages;

….6

(c) To ensure that translations are done using simple terms understandable to common man;

(d) To formulate translation guidelines in order to ensure that official correspondence is done in Telugu; and

(e) To encourage and publish books and articles on the advantages of using mother tongue as official language and medium of instruction through stories, poems, plays etc.

(B) Promotion

(a) To publish publicity material such as posters, handbills, user manuals, digital content;

(b) To create awareness among employees and public on use of mother tongue;

(c) To facilitate implementation of Telugu in user manuals for various hardware equipment manufactured in the State;

(d) To facilitate communication, oral or written, in Telugu in the airlines, trains and busses operating in the State; and

(e) To facilitate creation of new and innovative Telugu fonts;

(C) International Telugu Development

a) To liaison with other State Governments to facilitate Telugu teaching in their respective states Telugu minorities;

b) To liaison with Hindi speaking states to implement Telugu as third language in their States;

c) To liaison with Official Language Commission of Government of India and extend its jurisdiction to all Indian languages incorporated in eighth schedule of the Constitution of India without confining to Hindi;

d) To protect Telugu language in the border mandals from invasion by other languages of neighboring States by formulating special schemes/programs; and

e) To liaison with other state Governments to sort out any academic or administrative problem that may arise regarding Telugu language; and

(2) In addition to the functions of the Authority under sub rule (1), the Authority may undertake such other functions as the Government may assign to the Authority and in so doing the Authority shall be deemed to be fulfilling the purposes of the Act and the provisions of the Act shall apply to the Authority in respect of such functions.

(3) Nothing in this rule shall be construed as imposing on the Authority, directly or indirectly, any form of duty or liability enforceable by proceedings before any court.

PART IV
POWERS OF THE AUTHORITY

6) Powers of the Authority:- (1) Under Section 13 of the said Act, the Authority may exercise one or more of the following powers,

(a) To issue directions to departments and review the action taken on implementation of Telugu in a time bound manner duly considering the technical, financial and capacity building constraints;

(b) To seek and obtain information relating to implementation of Telugu from any officer of the Government or Legislature or High Court and such officer shall be bound to furnish the information sought by the Authority;

(c) To advise the State Government regarding implementation of its projects and programmes;

(d) To record any violation or dereliction of duty and to advise the appointing authority for imposing a penalty on any public servant;

(e) To impose and collect penalties, as prescribed under the rules;

(f) To prescribe and review syllabus and system of Telugu examinations conducted for testing public servants;

(g) To issue directions to Central Government establishments on use of Telugu in areas having interface with public;

(h) To review and protect the status of Telugu medium institutions and their continuation;

(i) To set up required offices at the State level and District level;

(j) To issue directions on implementation of Telugu as first language up to intermediate or equivalent education;

(k) To verify the learning levels of students up to intermediate or equivalent;

(l) To ensure teaching of Telugu Language as a subject in all the semesters up to degree;

(m) To ensure teaching of Telugu Language in all the technical courses like Medicine, Engineering and Law;

(n) To ensure teaching of Telugu Language as a subject in all English medium institutions;

(o) To ensure primary education is provided in all Government institutions in Telugu medium; and

(p) To co-ordinate with project works of centre for Telugu Classical Language of Government of India.

CHAPTER V
PROVISIONS RELATING TO STAFF

7) Appointment of staff— (1) No personnel shall be appointed through manpower outsourcing agencies for carrying out services which can be procured through service contracts such as housekeeping, security, hospitality and such other services.

PART - VI
FINANCIAL PROVISIONS

8) Establishment and administration of Telugu Language Development Fund—

a. There shall be established a fund to be called the Telugu Language Development Fund, with a seed capital of Twenty Five Crore Rupees, which shall, subject to the directions of the Government, be controlled and administered by the Authority.

b. Except as otherwise directed by the Government all money credited to the Fund shall be invested only in a single Scheduled bank.

c. A specified percentage out of tax collections specified by Government, may be paid to the Fund;

d. Government Corporations are hereby authorized to give grants to the Fund at their discretion, not exceeding fifteen percent of their surplus;

e. The private portion of the Fund shall be raised from the donations and other conveyances including funds, materials, property, and services, by gratuitous title;

f. For the purposes of income tax and corporate tax, the Fund shall be treated as that belonging to Government.

g. Chief Executive Officer shall be responsible for day to day administration of the Fund.

9) Delegation of financial powers– Under section-26 of the Act, delegation of powers of administrative sanction of all expenditure from the Fund for the Chief Executive Officer shall be up to ten lakh rupees, subject to any revision by the Board/Government from time to time.

PART-VII
MISCELLANEOUS PROVISIONS

10) Offences and penalties.–

(1) Any person who owns an enterprise does not cause his establishment to display its name board in Telugu shall be punishable with a fine of up to fifty thousand rupees, and in case the person continues to commit the same offence for two times shall in addition to the fine be punishable with an imprisonment for a period not exceeding three (3) months;

(2) Any head of Government Department or agency who being responsible for preparation of foundation or inauguration plaques of Government functions in Telugu as prescribed by the Government and does not do so shall be punishable with a fine of up to ten thousand rupees;

(3) Any head of Government Department or agency who does not use Telugu official language for his correspondence between departments or with public as prescribed by the Government shall be punishable with a fine of up to five thousand rupees;

(4) Any head of Government Department who does not review implementation of Telugu as official language as prescribed by the Government shall be punishable a fine of up to five thousand rupees;

(5) Any public servant who does not use Telugu as official language for his interaction with the public as prescribed by the Government, shall be punishable with a fine of up to ten thousand rupees;

(6) Any person who owning an educational institution does not implement Telugu syllabus or Telugu as a medium of instruction as prescribed by the Government shall be punishable with a fine of up to fifty thousand rupees or to an imprisonment for a period not exceeding six (6) months.

11) **Transitional provisions**–The provisions set out in the Third Schedule of the Act with respect to the transfer of assets, liabilities, functions and employees of the erstwhile department shall have effect.

4) These Rules issue with the concurrence of Finance (FMU-GAD.II) Department vide their U.O.No.37027/80/FMU-GAD.II/2017, Dated 06.04.2018.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

MUKESH KUMAR MEENA
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Printing and Stationary, Stores and Purchase,
Andhra Pradesh, Vijayawada - (with a request to publish the above notification in an Extraordinary issue of Andhra Pradesh Gazette immediately, and arrange to furnish 500 copies to Govt.)
The Director of Language & Culture, Andhra Pradesh, Vijayawada.

Copy to:

The P.S. to Principal Secretary to Chief Minister, Andhra Pradesh
The OSD to the Hon'ble Minister (Tourism, TL & C)
The OSD to Chief Secretary to Government, Andhra Pradesh.
The P.S. to Secretary (Tourism), YAT&C Department,
Andhra Pradesh
The Accountant General, Andhra Pradesh, Hyderabad.
The Director of Treasuries & Accounts, Andhra Pradesh.
The Pay & Accounts Officer, Andhra Pradesh.
The Chief Executive Officer, Andhra Pradesh Tourism Authority, Vijayawada
The Director of Archaeology and Museums, Andhra Pradesh, Vijayawada
The Managing Director,
Andhra Pradesh Tourism Development Corporation,
Vijayawada, Andhra Pradesh.
Finance (FMU.GAD.II. A&C) Department
G.A. (Ser.C) Department
Law (I) Department.
All Sections in YAT & C Department
SF/SCs

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER